
సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
గురువారం 3 ఏప్రిల్ 2025 : పేజీలు 8

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సాయి లోకేష్ భేటీ



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ బుధవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురుద్దేశ్వరి, రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానం దరెడ్డితో కలిసి కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కడప నుంచి రేణిగుంటకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిని ఉందని, దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వెనువెంటనే ఈరోడ్డును మరమ్మతులు చేయాలని వినతిపత్రం మిగతా 2లో



# న్యాయం వైపు నిలిచే "వకీల్ సాబ్"లకు సలాం

-సామాన్యులకు న్యాయవాదులు అండగా ఉండాలి,,,

-న్యాయవ్యవస్థ ఎంతో గొప్పది,,, -న్యాయవాద వృత్తి మహోన్నతమైనది

-బార్ కౌన్సిల్‌కు ఎల్లప్పుడు చేయూతనందిస్తా,,,

-కౌన్సిల్ అధ్యక్షుడు ప్రమాణస్వీకారంలో రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,,



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: న్యాయం వైపు నిలిచే ప్రతి వకీల్ సాబ్ లకు తాను సలాం చెపుతానని,సామాన్యులకు న్యాయం జరిగేలా న్యాయవాదులు కృషి చేయాలని, న్యాయ వ్యవస్థ మిగతా 2లో

# కేసులతో తమ్ముళ్ళ "పరేషాన్"


-అధికారం వచ్చినా అవస్థలే,,,


-సంవత్సరం కావస్తున్న నేటికి కోర్ట్ ల చుట్టే ప్రదక్షిణలు,,,

-తప్పుడు కేసులపై దృష్టి సారించని ప్రభుత్వం,,,

-కార్యకర్తలకు కేసుల విషయం లో లభించని మోక్షం,,,

-అసంతృప్తి లో పసుపు దళం,,,





మీకు మేమున్నాం,పార్టీ అధికారంలోకి వస్తానే అన్ని విధాలా కార్యకర్తలకు అండగా ఉంటాం, వైసీపీ పై మీరు పోరాడండి, ఎదుర్కొంది అంటూ ఇటు చంద్ర బాబు,ఇటు లోకేష్ కార్యకర్తలకు సూచించడంతో అధినేత మాటవిని తమ పార్టీ కోసం వైసీపీ నీ ఎదుర్కున్న తెలుగు తమ్ముళ్ల నేడు అధికారం వచ్చినా కేసుల తో పరేషాన్ అవుతున్నారు.

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్: అధికారం వస్తే నాయకులు అధికారం చేయిస్తారు ఏమో కానీ,కార్యకర్తలు మా త్రం కష్టాలు పడవలసిందే అనే దానికి తెలుగు తమ్ముళ్ళ అవస్థలే ఉదాహరణ. వైసీపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షం మిగతా 2లో

# కరవు కోరలు చాస్తున్నా.. కళ్ళు తెరవరేం,,

-రాయచోటి నియోజక వర్గంలోనూ కరవు కనిపించలేదా?

-అన్నమయ్య జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరవు మండలంగా ప్రకటించక పోవడం ఏంటి?

-అన్నమయ్య జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

- మీడియా సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి అన్ని విధాలుగా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి పాలన అవినీతి అక్రమాలు దౌర్జన్యాలను శ్రీకాంత్ రెడ్డి ఎండగట్టారు. జగన్ ఐదేళ్లలో పెద్దగా కరవు ఛాయలు కనపడ లేదన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో మొదటి ఏడాదిలోనే దారుణమైన కరవు పరిస్థితులు దాపురించాయన్నారు. రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొద్దిగా ఉన్న నీటితోనే పెట్టిన పంటలు చేతికి రావడం లేదన్నారు. వచ్చిన పంటలను అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. టమోటో పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. రైతుల జీవితాలు కష్టతరంగా మారాయన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల బోర్లు ఎండుతున్నాయని అన్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాలలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. మామిడి తోటలు నిట్ట నిలువునా ఎండుతున్నాయన్నారు. వేల రూపాయలు పెట్టి ట్యాంకర్ల ద్వారా మామిడి చెట్లుకు నీళ్లు నింపుకోలేని పరిస్థితులు వున్నాయన్నారు. నీళ్లు తోలుకునేందుకు కేంద్ర ప్రభుత్వ ఎన్ఆర్ఈజిఎస్ పథకం ద్వారా బిల్లులు మిగతా 2లో


# రెవెన్యూ అధికారుల పనితీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికం

-రెవెన్యూ మరియు సర్వే శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రెవిన్యూ అధికారుల పనితీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికమని రెవెన్యూ మరియు సర్వే శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి పట్టణంలోని సుధా ఫంక్షన్ హాల్ లో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయచోటి డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, డీటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలతో రెవెన్యూ అంశాలపై మిగతా 2లో





## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సాయి లోకేష్ భేటీ

**(మొదటి పేజీ తరువాయి)**అందజేశారు. ప్రధానంగా కడప-రేణిగుంటకు నాలుగు లైన్ల రహదారి మంజూరే ఉందని అయితే వాహనాల రద్దీ దృష్ట్యా దానిని వెంటనే ఆరు లైన్లకు మార్చి ఆరులైన్ల రోడ్ల పనులను చేపట్టాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

## కేసులతో తమ్ముళ్ళ "పరేషాన్"

**(మొదటి పేజీ తరువాయి)**కోసం పోరాడుతూ ,ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన చాలా మంది టీడీపీ కార్యకర్తలు నేడు గత ప్రభుత్వం పెట్టిన కేసులతో అటు ఆర్థికంగా,ఇటు మానసికంగా ఇబ్బందులు పడుతూ తమ పై పెట్టిన తప్పుడు కేసుల పై ఎప్పుడూ ప్రభుత్వం దృష్టి సారించి తమను బయట పడేస్తుందా అని ఆశ గా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే సంవత్సరం కావస్తున్న ఇంకా కార్యకర్తల పై వారి సమస్యల పై అధిష్టానం దృష్టి సారించాలని,లేకపోతే అధినేతల ను నమ్మి పార్టీ కోసం ముందుకు వెళ్లి కేసులతో జీవితాలను కోల్పోవలసి వస్తుందని ,భవిష్యత్తులో ఇంకోమారు పోరాడే అవకాశం,ఆసక్తి కార్యకర్తలకు ఉండదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఎందుకు ఈ నిర్లక్ష్యం,,,**

అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యకర్తలకు పెద్దపీట వేస్తామని చెప్పిన అధినేతలు ఇప్పుడు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థంకాని పరిస్థితి లా తయారైంది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో పాలనను గాడిలో పెట్టేందుకు సమయం తీసుకుంటున్న మరీ సంవత్సరం గడుస్తున్న కార్యకర్తల కష్టాలు తొలగక పోతే భవిష్యత్తులో మాత్రం కార్యకర్తల బలం పుష్కలంగా ఉన్న టీడీపీ పార్టీ ఆ బలాన్ని కోల్పోవలసి వస్తుంది. కార్యకర్తల కుటుంబాలు సంతోషంగా ఉన్నపుడే పార్టీ కి బలం. మరి కేసులలో ఇరుక్కొని అటు కుటుంబం నుండి వ్యతిరేకత,ఇటు పార్టీ నుండి మద్దతు లభించకపోతే తెలుగు తమ్ముళ్ళ పరేషాన్ పక్కన పెడితే, పక్క పార్టీ ల వైపు అడుగేస్తే మాత్రం ఆది ఎవరి నిర్లక్ష్యమో అందరికి అర్థం అవుతుంది. మరి చూడాలి అధినేతలు ఇప్పటికైనా కార్యకర్తలపై వైసిపి హయాంలో నమోదైన కేసుల నుండి విముక్తి విముక్తి కల్పిస్తారో లేదో,,,

**కేసులతో ఒత్తిడికి లోనవుతున్నాం,,,**

తెలుగుదేశం పార్టీ కోసం వైసిపి హయాంలో అనేక ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంతో తమపై కావాలనే అప్పటి ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేసిందని, నేటికీ ఆ కేసుల్లో ఇరుక్కుని ఆర్థికంగా మానసికంగా శారీరకంగా ఇబ్బందులు పడుతున్నామని, పోలీస్ స్టేషన్లో చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగలేక అవస్థలు పడుతున్నామని, వెంటనే ప్రభుత్వం కార్యకర్తలపై నమోదు చేసిన తప్పుడు కేసులను తొలగించేలా చర్యలు చేపట్టాలని, పార్టీ అధికారంలోకి వస్తే తమ సమస్యలు తీరుతాయని, తమపై పెట్టిన కేసులు తొలగిపోతాయని ఆశగా ఎదురుచూస్తున్నామని, సంవత్సరం అవుతున్న ఇప్పటికీ తాము అప్పుడు కేసుల కోసం ఇబ్బందులు పడటం బాధాకరమని, దయవుంచి అధినేత చంద్రబాబు, యువ నేత లోకేష్ కార్యకర్తల కష్టాలను గుర్తించి తప్పుడు కేతలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని మలువురు తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పక్కా గృహ నిర్మాణా పనులు వేగవంతంగా చేయండి -హౌసింగ్ ఏఈ చెన్నయ్య

**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండలంలోని, మాధవరం,-1 ఎస్కేఆర్ నగర్, పార్వతిపురం గ్రామాలలో 2019-2020-2021 సంవత్సరంలో మంజూరైన పక్కా గృహాలు త్వరగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు బుధవారం ఆయా గ్రామాలలో అవగాహన కల్పించారు ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు 2019, 20,21 సం, మంజూరైన పక్కా గృహాలు పనులు త్వరగా పూర్తిచేయాలని అడిషనల్ అడ్వాన్స్ పేమెంట్ గృహనిర్వాసులు దారులకు ఒక్కొక్కరికి 50, వేల రూపాయలు త్వరగా పనులు పూర్తిపచేసేందుకు మంజూరు చేశామని జూన్ మాసం లోపల ప్రతి ఒక్కరు పక్కా గృహాలు నిర్మించాలని వారికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.







## "వకీల్ సాబ్"లకు సలాం

**(మొదటి పేజీ తరువాయి)**ఎంతో గొప్పదని, అలాంటి వ్యవస్థలో న్యాయవాద వృత్తి మహోన్నతమైనదని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట కోర్టు ఆవరణంలో నూతనంగా ఎన్నికైన బార్ కౌన్సిల్ అధ్యక్షుడు హనుమంతు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన న్యాయవ్యవస్థలో ఎన్నో కేసులు పరిష్కరించిన గొప్ప న్యాయవాదులు ఉన్నారని, అందులో కేసుల్లో ఇరుక్కున్న అమాయకులు, తప్పు చేసిన వారు కూడా కోర్టుల చుట్టూ తిరుగుతుంటారని, అయితే సామాన్యులకు అండగా నిలబడి ధర్మం వైపు నిలబడి ప్రతి న్యాయవాది న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టాలని, అలాగే సామాన్యునికి బార్ కౌన్సిల్ కూడా అండగా నిలిస్తే ఎటువంటి ఆటుపోట్లనైన సామాన్యులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని, చాలామంది న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కుతారని, అటువంటి వారికి న్యాయం అందేలా న్యాయవాదులు కృషి చేయాలని ఆయన కోరారు. మంచికి చెడుకు తేడా తీసుకొని,మంచి కోసం నిలబడి దేశానికి కూడా మంచి పేరు తీసుకు వచ్చిన న్యాయవాదుల సరసన రాజంపేట న్యాయవాదులు కూడా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా న్యాయవాదులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## కరవు కోరలు చాస్తున్నా.. కళ్ళు తెరవరేం,,

**(మొదటి పేజీ తరువాయి)**పొందవచ్చునని, వారాంతానికి బిల్లులు చెల్లించాలని, బిల్లులను రైతులకు అడ్వాన్స్‌గా ఇచ్చినా ఇంకా మంచిదే నని ఆయన సూచించారు. మామిడి రైతులపై ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచనలు చేయాలని కోరారు. రైతులకు ఉచిత బోర్లు వేస్తామని కూటమి పెద్దలు చెప్పారన్నారు. గత ప్రభుత్వంలో ఉచిత బోర్లు వేసి వాటికి విద్యుత్ సర్వీసులను కూడా మంచి సంకల్పంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 51 కరవు మండలాలను ప్రకటించిందన్నారు. ప్రక్కనే ఉన్న వైఎస్ఆర్ జిల్లాలో స్వల్ప కరవు, తీవ్రకరవు ఉన్న మండలాలను ప్రకటించారన్నారు. అన్నమయ్య జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరవు మండలంగా ప్రకటించక పోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రాయచోటి నియోజక వర్గంలో 6 మండలాల్లోనూ తీవ్ర కరవు పరిస్థితులు ప్రభుత్వానికి కనపడలేదా అని ప్రశ్నించారు. గతంలో వర్షపాత నివేదికల మూలంగా రాయచోటి నియోజక వర్గంలోని సంబేపల్లె మండలం కరవు మండలాల జాబితాలో రాలేదని, కరవు మండలంగా చేర్చాలని తాము పలుమార్లు ప్రభుత్వాన్ని కోరామని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో కొందరు రాద్దాంతం చేశారన్నారు. ఇప్పుడు ఇక్కడ కరవు లేదు అనుకుంటున్నారా? రైతులు సుఖంగాఉన్నారనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. మామిడి చెట్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ప్రతి బోరు ఎండిపోయే పరిస్థితులు దాపురించాయన్నారు. రైతులు బంగారాన్ని తాకట్టు పెట్టి బోర్లు వేస్తున్నారు. రైతులు ఇంత దయనీయమైన పరిస్థితులతో ఇబ్బందులు, కష్టాలు పడుతుంటే ఈ ప్రభుత్వానికి జాలి కలగదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కరవు మండలాలుగా ప్రకటించడంలోనే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే రేపు ఇన్స్యూరెన్స్‌లు ఏవిధంగా ఇస్తారు? ఏ విధంగా పంటల పరిహారం అందచేస్తారు? అని ఆయన నిలదీశారు. ఆ రోజు రైతులకు భారంలేకుండా జగన్ ప్రభుత్వమే ఇన్స్యూరెన్స్ కు ప్రీమియాన్ని చెల్లించిందన్నారు. ఇన్స్యూరెన్స్ వచ్చేలా చేస్తే మేము ఇంకా బాగా చేస్తామని ఇప్పటి ప్రభుత్వ పెద్దలు హేళనగా మాట్లాడారన్నారు. ఈ ఏడాదికి రైతు భరోసా ఒక్క రూపాయి చెల్లించ లేదన్నారు. ఏ రకమైన ఇన్స్యూరెన్స్‌లకు ప్రీమియంలు కట్టాకపోతిరి? ఇన్స్యూరెన్స్ లు ఇన్ పుట్ సబ్సిడీల మాటే లేదన్నారు. కరవు మండలాల ప్రకటన ప్రసక్తే లేకుండా చేశారని ఆయన మండిపడ్డారు. అన్నమయ్య జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించాలని, రాయచోటి నియోజక వర్గంలోని 6 మండలాలను తీవ్ర కరవు మండలాలుగా గుర్తించి రైతులను ఆదుకోవాలని శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వానికి విన్నవించారు.

## రెవెన్యూ అధికారుల పనితీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికం

**(మొదటి పేజీ తరువాయి)**డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారుల సదస్సు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ పిర్యాదులు, రీ సర్వే ప్రగతి, మంజూరైన పొసెషన్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పురోగతి, హౌస్ సైట్స్ రీవెరిఫికేషన్ పురోగతి, పెండింగ్ లో ఉన్న భూమి అన్యాక్రాంతం, భూ సేకరణ, కోర్టు కేసులు, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై ఆక్రమణల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్ భూములు కేటాయింపు తదితర రెవెన్యూ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గుర్రంకొండ తాసిల్దార్ ఈ సమావేశంలో అవగాహన కల్పించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలలో తీసుకోవాల్సిన చర్యలపై సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలు వెలిబుచ్చిన సందేహాలకు అనుమాన నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల పనితీరును ప్రజలందరూ పరిశీలిస్తూ ఉంటారని రెవెన్యూ సిబ్బంది పనితీరు రాష్ట్ర పనితీరుగా ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు ఎట్టి పరిస్థితులలో అన్యాక్రాంతం కాకూడదని ఆదేశించారు. ఈ సర్వే కి ముందు ఫ్రీ సర్వే తర్వాత ప్రభుత్వ భూమి లో ఎటువంటి మార్పు రాకూడదని స్పష్టం చేశారు. హౌసింగ్ పట్టాల హరి వెరిఫికేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు జరగరాదని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి వారందరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు గుర్తించాల్సిన భూముల విషయంలో ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించారన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. మండలాలలో ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. కోర్టు కేసులలో ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు. గ్రామాలలో రీ సర్వే చేయాల్సి వచ్చినప్పుడు వీఆర్వో, గ్రామ సర్వేయర్లు సమన్వయంగా పనిచేయాలన్నారు. వీరి పనితీరును తాసిల్దార్ మరియు మండల సర్వేయర్లు ఏ రోజు కా రోజు తగిన పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో రకరకాల అనుమానాలు వస్తాయని వాటన్నిటిని ఈ సదస్సు ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పూర్తి అయిన ప్రతి పనిలో రిమార్క్స్ కాలమును తప్పనిసరిగా వాడి సంబంధిత అంశాలను చేర్చాలని ఆదేశించారు. రెవిన్యూ అంశాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సర్వేకు సంబంధించి గ్రౌండ్ ట్రూథింగ్, పిఓటి లలో లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మార్చి 25,26వ తారీకులలో జరిగిన మూడవ కలెక్టర్ల సదస్సులో అన్నమయ్య జిల్లాకు ఏడవ ర్యాంకు వచ్చిందని జిల్లా కలెక్టర్ దిశ నిర్దేశం వాళ్ళనే ఈ ర్యాంకు మన అన్నమయ్య జిల్లా సాధించగలిగిందని పేర్కొన్నారు. రెవెన్యూ అంశాలలో పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో తమ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అన్నమయ్య జిల్లాలో పేదల ఫ్రిజ్‌ల(మట్టి కుండలు) వ్యాపారాలు జోరుగా జరుగుతున్నాయి






**కేవిపల్లి మేజర్‌న్యూస్** : జిల్లాలో ఏప్రిల్ నెల నుండి గ్రీష్మ తాపం మొదలైనది. ఉష్ణోగ్రత 42 డిగ్రీలకు చేరింది. ప్రభుత్వ పాఠశాలలు ఒక పూటకే అనుమతి ఇచ్చింది. వృద్ధులు స్త్రీలు, పిల్లలు 10 గంటలు దాటిన తర్వాత బయటకు రావడానికి భయపడుతున్నారు. గ్రీష్మ తాపం ఎండల వేడుమికి తట్టుకోవడానికి ఫ్రిజ్జులు మట్టితో తయారుచేసిన రకరకాల కుండలు మార్కెట్లోకి వచ్చాయి. దీనికి తోడు కడపలో తయారుచేసే నల్ల మట్టి బానల, కడవలు కూజలు కుండలు సీసాలు కూడా మార్కెట్లోకి వచ్చాయి. ఒక వస్తువుపై ఒక్కోక ధర ఉంటుంది. ఎండాకాలం ముగిసే వరకు ఈ వ్యాపారాలు జోరుగా సాగుతుంటాయి. అయితే అమ్మకాలు బాగా జరిగితే కూలి పాటు గిట్టుబాటు అవుతుంది. మట్టి కుండలు తయారీ 80% మూతపడ్డాయి. ప్రతి ఒక్క పేద కుటుంబం మట్టితో తయారుచేసిన మట్టికుండలను కొనుగోలు చేసి ఇళ్లలో పెట్టుకొనిసేద తీర్చుకొను చున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలలో ఒకటైన ఫ్రిడ్జ్ ల అమ్మకాలు మార్కెట్లో వచ్చాయి. ధనవంతులు ఉద్యోగులు వ్యాపారస్తులు ఈ ఫ్రిడ్జ్ లపై దృష్టి పెట్టడంతో మట్టితో తయారుచేసిన ఫ్రిడ్జ్ లు కొనుగోలు తగ్గాయి. అయినప్పటికీని వేసవి ముగిసే వరకు ఈ వ్యాపారాలు సాగవు. అడిగే వారు ఉండరు గతంలో మట్టి పాత్రలు కుండలు, బానలను కుమ్మర కులస్తులు మాత్రమే తయారుచేస్తారు. వీటి తయారీ కష్టముతో కూడుకున్నది. ఈ కుండల వ్యాపారంతో బ్రతుకుతెరువు జరగని కారణంగా వాటి వదిలి కుమ్మరి కుమ్మరి కులస్తులు కుండల తయారీని వదిలేసి ఇతర వ్యాపారాలపై ఇతర పనులపై నిమగ్నమయ్యారు. ఈ మట్టితో తయారు చేసిన కుండలోని నీళ్ళు త్రాగితే ఆరోగ్యానికి మంచిది. జబ్బులకు దూరంగా ఉంటారు. జీర్ణక్య సమస్యలు రాకుండా, మోకాలు నొప్పులు ఇతర సమస్యలు ఉండవు. దాదాపు 50 సంవత్సరాల మునుపు పట్టణాలలో గాని పల్లెటూర్ల ప్రాంతాల్లో గాని మట్టితో తయారుచేసిన కుండలపైనే ఎక్కువ శ్రద్ధ చూపేవారు. ఆ మట్టితో తయారుచేసిన పాత్రలలోనే ఆహార పదార్థాలు వండుకునేవారు దీని వలన తయారుచేసిన ఆహారంలో కూడా ఎంతో రుచికరంగా ఉండేది, తేలికగా జీర్ణం అయ్యే శక్తి కూడా ఉండేది. ఫ్రిడ్జ్ లో నిలువ చేసిన నీటిని కరెంటు వాడటం వల్ల దగ్గు జలుబు వంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయని. సంవత్సరం పొడవునా గృహిణులు మట్టి పాత్రలు వాడితే ఆరోగ్యానికి మంచిదని డాక్టర్లు సూచనలు ఇస్తున్నారు.






# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :**
లక్కిరెడ్డిపల్లె మండలంలోని అనంతపురం గ్రామం ఈడిగుపల్లికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు మాతృమూర్తి భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీఎమ్మెల్యేగడికోటశ్రీకాంత్ రెడ్డి. ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి , గంగమ్మ ఆలయ చైర్మన్ మురికినాటీ రెడ్డయ్య, ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు సభాపతి నాయుడు, శ్రీధర్, చంద్ర, ఓబులేసు,రమణయ్య ,తదితరులు నివాళులు అర్పించారు.



# ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరించడానికే వక్స్ సవరణ బిల్లు..? మైనారిటీలను అణిచివేసే కుట్ర..

**పీలేరు మేజర్ న్యూస్ :** గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న వక్ఫ సవరణ బిల్లుకు వ్యతి రేకంగా ఈ రాష్ట్రంలో ఉన్న ముస్లిం ప్రజలు తీవ్రంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోకుండా నేడు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసు కోవడం పట్ల ముస్లింల మనోభా వాలు ఘోరంగా దెబ్బతీస్తున్నారు, ఈ చర్యకు రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్ర బాబు నాయుడు ఆంధ్రప్రదేశ్లోని ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పా లని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముస్లింల పక్షపాతిగా ఉంటానని ముస్లింలకు న్యాయం చేస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఈరోజు ముస్లింల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వక్ఫ సవరణ బిల్లును ప్రవేశ పెడుతుంటే కనీస సవరణలు



కూడాకోరకుండా బిల్లుకు బేషరతుగా తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వడం సిగ్గుమాలిన చర్య అని అమృత్ తేజ అన్నారు. ఇవే విధానాలు కొన సాగిస్తూపోతే ,గత ప్రభుత్వ హయాం లో బిజెపి ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు మద్దతునిచ్చిన వైఎస్ఆర్సిపి కి పట్టిన గతే మరల టిడిపికి పడుతుందని హెచ్చరించారు. ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరించడానికే వక్ఫ సవరణ బిల్లు అని ,ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే మోడీ అజెండా అని,మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ,జనసేన మద్దతు తెలపడం దారుణం అని అన్నారు.ఈ చర్యతో తెలుగుదేశం పార్టీ సెక్యులర్ ముసుగు తొలిగింది అని అన్నారు.

# మైనార్టీ విద్యార్థుల ఇంటర్ విద్యకు నిలయం వాల్మీకిపురం గురుకులం

**వాల్మీకిపురం మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల మైనారిటీ బాలికల జూనియర్ కళాశాలలో ఇంర్మీడియట్ ప్రవేశానికి ఆన్లైన్లో ఏప్రిల్ 6వ తేదీ వరకు దర ఖాస్తులు స్వీకరించబడును. దరఖాస్తు చేయువారు ఆన్లైన్లో aprs.apcfss.in వెబ్సైట్ నందు రూ. 300 ఫీజు చెల్లించి దరఖాస్తు పూర్తి చేయాలి. ఈ కళాశాల నందు ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు, సీఈసీ గ్రూప్ నందు 35 సీట్లు కలవు. ఈ కళాశాలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ముస్లిం మైనారిటీ బాలికలకు అర్హత కలదు. సీనియర్ అధ్యాపకులు, చక్కటి కళాశాల భవనం, ఆధునిక ప్రయోగశాలలు, అత్యుత్తమ ఫలితాలు సాధించడం ఈ కళాశాల ప్రత్యేకత. మైనారిటీ ముస్లిం బాలికలకు ఇంగ్లీషు ఉర్దూ మీడియంలో బోధన జరుగును. ప్రవేశం పొందిన బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు చక్కటి హాస్టల్ వసతి కల్పించ బడును. కావున ముస్లిం బాలికలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రమా మంజుల తెలియజేశారు. ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకొని ఏప్రిల్ 25వ తేదీన అన్నమయ్య జిల్లా రాయ చోటిలో పరీక్ష వ్రాయవచ్చును. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు కౌన్సిలింగ్ మే 23 తేదీ నుండి జరుగును. దరఖాస్తులుసమర్పించుటలో సందేహా లను నివృత్తి కొరకు వాల్మీకిపురం మైనారిటీ బాలికల జూనియర్ కళాశాలప్రిన్సిపాల్‌రమామంజులను 87126 25077 నెంబరుతో అన్నమయ్య జిల్లా ఎంట్రన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం చెన్నకేశవులను 871 26 250 76 నెంబరుతో సంప్రదించవచ్చును.

# ముస్లింల ఆర్థిక స్థితిగతులను దెబ్బకొట్టడానికే వక్ఫ్ చట్టసవరణ బిల్లు

## – ఇందుకు మద్దతు తెలిపిన టిడిపి,జనసేనలు మూల్యం చెల్లించుకోక తప్పదు

## – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : వక్ఫ బిల్లుకు ఎన్డీఏ భాగస్వామ్యమైన టిడిపి,జనసేన పపార్టీలు మద్దతు ఇవ్వడం ముస్లిం సమాజానికి ద్రోహం చేసినట్టే అవుతుందని,ఎన్నికల ముందు సిఎం చంద్రబాబునాయుడు ముస్లింలకు ఇచ్చిన హామీ మేరకు వక్ఫ ఆస్తుల రక్షణ కొరకు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న వక్ఫ బిల్లును వ్యతిరేకించాలని యావత్తూ ముస్లిం సమాజం కోరుతోందని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ టిడిపి ,జనసేన పార్టీలు వక్ఫ సవరణ చట్టం 2024ను పార్లమెంటు ఇరుసభలలో ఇప్పటికైనా వక్ఫ బిల్లును వ్యతిరేకించాలని ముస్లింలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ముస్లింల తీవ్ర వ్యతిరేకత టిడిపి,జనసేన ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.ముస్లింల ఆర్థిక స్థితిగతులపై దెబ్బకొట్టడానికే వక్ఫ్ బిల్లు తీసుకుని వచ్చారని బిజెపిపైన విమర్శలు గుప్పించారు.ఒక వైపు బిజెపి వారు ముస్లింలపైన ప్రేమ కురిపిస్తూనే మరోవైపు తీవ్ర కక్షసాధింపు చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశ పౌరులుగా వక్ఫ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఓటు రాజకీయల కోసం ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రజల మధ్య అలజడి సృష్టించి,సామరస్యం లేకుండా చేస్తూ బిజెపి పాలన సాగిస్తోందని అన్నారు.ఈ బిల్లుకు టిడిపి,జనసేన మద్దతు ఇస్తే రాబోయే రోజుల్లో ముస్లింల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్కే.బాషా,మహబూబ్ పీర్ పాల్గొన్నారు.



# ఏనుగుల దాడిలో రైల్వే కోడూరు మండలంలోని మృతులకు పూర్తిగా ఎక్స్గ్రేషియా చెల్లించాలి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని, బుడుగుంట పల్లి ఉర్లగడ్డ పోడు గిరిజనులు దళితులు తలకోన గుం డాలకోన మీదుగా శివరాత్రి ఉత్సవాలకు ఫిబ్రవరి 24వ తేదీ 2025ముగ్గురుఏనుగుల దాడిలో మృతి చెందారని వారికి అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అసెంబ్లీ సాక్షిగా పది లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించారని ఫారెస్ట్ అధికారులు మాత్రం ఐదు లక్షలు ఇచ్చి చేతుల దులుపుకున్నారని ఇచ్చిన మాట ప్రకారం మరో ఐదు లక్షలు తక్షణమే చెల్లిం చాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్ర శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సంఘటన జరిగి ఒకటిన్నర నెల జరుగుతూ ఉంటే మిగతా బ్యాలెన్స్ చెక్కు డబ్బులు ఎందుకు ఇవ్వలేదని ఫారెస్ట్ అధికా రులనుప్రశ్నించారు.ఫారెస్ట్ అధికా రులు, తమ బాధ్యత నుండి తమ తప్పుల నుండి తప్పించుకునేందుకు ఎర్ర చందనం దొంగలని ముద్ర వేసి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లుఆరోపించారు.విచారణపేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. కాలినడకన శివరాత్రి ఉత్సవాల కోసం పోయారు తప్ప ఆయుధాలు తీసుకొని ఎర్రచందనం కొట్టినట్లు ఎక్కడ దాకలు లేవన్నారు. తక్షణ వారికీ ప్రభుత్వం ప్రకటించిన పది లక్షల్లో ఐదు లక్షలు ఇచ్చారు కానీ మిగిలిన ఐదు లక్షలు తక్షణమే చెల్లించాలని, పేదరికంలో ఉన్న బాధితులను ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని లేని పక్షంలో బాధితులతో కలిసి ఫారెస్ట్ ఆఫీస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సూర్య www.suryaa.com
గురువారం 3 ఏప్రిల్ 2025

# రెవిన్యూ అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలి

## రెవెన్యూ చట్టాలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాజంపేట, మేజర్ న్యూస్ :** రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని, ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాజంపేట బోయనపల్లిలోని అన్నమాచార్య యూనివర్సిటి ఆడిటోరియంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి ఆధ్వర్యంలో రాజంపేట డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, డీటిలు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలతో రెవెన్యూ అంశాలు, వివిధ చట్టాలపై డివిజన్ స్థాయి 2వ రెవెన్యూ అధికారుల ఒకరోజు శిక్షణా కార్యక్రమం(వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ పిర్యాదులు, రీ సర్వే ప్రగతి, మంజూరైన పొసెషన్ సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పురోగతి, హౌస్ సైట్స్ రీవెరిఫికేషన్ పురోగతి, పెండింగ్ లో ఉన్న భూమి అన్యాక్రాంతం, భూ సేకరణ, కోర్టు కేసులు, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై ఆక్రమణల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్ భూములు కేటాయింపు తదితర రెవెన్యూ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో అవగాహన కల్పించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలలో తీసుకోవాల్సిన చర్యలపై సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, విఆర్ఓ, విఆర్ఏలు వెలిబుచ్చిన సందేహాలకు అనుమాన నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూరెవిన్యూఅధికారులుపనితీరులోప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందనిఅన్నారు. పిజిఆర్ఎస్ద్వారాఅందిన దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా డివిజన్ కు సంబంధించి మొత్తంగా 7229 ఫిర్యా దులు అందగా ఇప్పటివరకు 6982 సమస్యలను పరిష్కరించారని కేవలం 247 ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయన్నారు. వీటిని కూడా నిర్ణీతకాల పరిమితి లోపు నాణ్యతగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా ఐదు అంశాలకు సంబంధించి దరఖాస్తులు ఎక్కువగా అందాయని.. ఇందులో రెవిన్యూ రికార్డులలో ఎంట్రీల దిద్దుబాటు, మ్యుటేషన్స్, ల్యాండ్ గ్రాబింగ్, రీ సర్వే అభ్యర్థనలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ లపై ఫిర్యాదులు అందాయన్నారు. రెవెన్యూ సదస్సులలో అందిన 4182 దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించారన్నారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ మరియు రీ సర్వే దరఖాస్తుల సమస్యల పరిష్కారంలో జిల్లాలో రాజంపేట డివిజన్ ప్రథమ స్థానంలో ఉందని ఇందుకు చొరవ చూపిన సబ్ కలెక్టర్, తహశీల్దారులుఇతర అధికారులందరినీ అభినందిస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. మండలాలలో ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. కోర్టు కేసులలో ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు. గ్రామాలలో రీ సర్వే చేయాల్సి వచ్చినప్పుడు.. వీఆర్వో, వీఆర్ఏలు సమన్వయంగా పని చేయాలన్నారు. వీరిపనితీరును తహశీల్దార్ ,మండల సర్వేయర్లు ఏ రోజుకారోజుతగినపర్యవేక్షణచేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ రెవిన్యూ అంశాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను బాధ్యతాయు తంగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో నిబంధనలను తప్పనిసరిగాపాటించాలన్నారు. సర్వేకుసంబంధించి గ్రౌండ్ ట్రూథింగ్, పిఓటి లలో లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి మాట్లాడుతూ రెవిన్యూ సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతామన్నారు. రెవెన్యూ అంశాలలో పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో తమ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.



# డాక్టర్ నాగేంద్ర ప్రసాద్‌కు ఘన సన్మానం

**నందలూరు,మేజర్ న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి బాలికల జూనియర్ కళాశాల (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్) లో ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన డాక్టర్ మీసరగండ నాగేంద్ర ప్రసాద్ బుధవారం ఘన సన్మానం అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి ఆధ్వర్యంలో జరిగిన పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్ శ్రీదేవి దంపతులను శాలువా, గజమాలలు, జ్ఞాపికలు, పంచరత్న పద్యాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాయామ విద్య పరిశీలకులు భానుమూర్తి రాజు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం మాజీ అధ్యక్షులు జీవీ నారాయణరెడ్డి, నందలూరు రాజంపేట పుల్లంపేట ఒంటిమిట్ట మండలాలకు చెందిన విద్యాశాఖ అధికారులు నాగయ్య, అనంతకృష్ణ, రఘునాథరాజు, చక్రధర రాజు, ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రమణయ్య శెట్టి, శివరామ ప్రసాద్, సుచరిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు, శివ మోహన్ తదితరులు, పరిసర మండలాలకు చెందిన ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు, కవి, గంగనపల్లి వెంకటరమణ రచించిన పంచరత్న పద్యాలను సభాముఖంగా ఆలపించగా ప్రధానోపాధ్యాయురాలు, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కలిసి జ్ఞాపికను అందించారు.




# దశరథరామిరెడ్డి మాతృమూర్తి మృతికి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి మాతృమూర్తి పోలంరెడ్డి నాగులమ్మ మృతికి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి నివాళులర్పించారు. రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీలోని వారి నివాసంలో నాగులమ్మ భౌతిక కాయాన్ని బుధవారం శ్రీకాంత్‌రెడ్డి సందర్శించారు. ఆమె మృతిపట్ల సంతాపం తెలిపి దశరథ రామిరెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపిపి సమరసింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్, ఫయాజ్ అహమ్మద్, షబ్బీర్, ఇర్ఫాన్, కో ఆప్షన్ సభ్యుడు అయ్యవారు రెడ్డి, సుగవాసి శ్యామ్ సంబేపల్లె మండల నాయకులు ఆవుల వేణు గోపాల్ రెడ్డి, వివి ప్రతాప్ రెడ్డి, వాసుదేవవరెడ్డి, సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి , యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# యల్లటూరిని కలిసిన పెద్దపల్లె శేఖర్



**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణం, జనసేనపార్టీ కార్యాలయము (యల్లటూరు భవన్) నందురాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజుని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఫాస్ట్‌న్యూస్ చానల్ చైర్మన్ పెద్దపల్లె శేఖర్‌మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన నాయకులు నిమ్మనపల్లె పవన్ కుమార్ , పెద్దపల్లి అశోక్ , మనోహర్ పాల్గొన్నారు.

# పేదవారికి ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం

## – డాక్టర్ జె.యం వైష్ణవి

**పీలేరు మేజర్ న్యూస్ :** ధనంజయరాజు, డాక్టర్ జె.యం .వైష్ణవి ఎల్కేజీ నుండి క్లాస్ వరకు 1వ తరగతి నుంచి విక్టరీ స్కూల్లో, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు వీ.ఎస్.ఎన్. సిద్ధార్థ హై స్కూల్ పీలేరులోనూ, ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కాలేజ్ విజయవాడ లోను, బైపీసీ గ్రూపులో ఫస్ట్ అటెంప్ట్ లోనే ఎం.బి.బి.ఎస్ .మెడిసిన్ సీటు సంపాదించినారు. తర్వాత అదేవిధంగా ఎం.ఎస్ . ఆర్థోపెడిక్ సబ్జెక్టులో కుప్పం కళాశాలలో ఎమ్మెస్ పూర్తి చేయడం జరిగింది. ఈ విధంగా విద్యను ఎక్కడ కుంటు పడకుండా ప్రథమ శ్రేణిలోని కావడం జరిగింది, వీరి తాత అయిన లేట్ జె.బృహస్పతి రాజు. సిద్ధమ్మ మనవరాలుగా గ్రామీణ ప్రాంతం నుండి చదివి అత్యంత స్థానానికి రావడం జరిగింది గొప్ప డాక్టర్ గా పేదవాళ్లకు ఉచితంగా సేవ చేయాలని, అలాగే ఇంతకు మునుపు ఆరు నెలలు పీలేరు ప్రభుత్వ హాస్పిటల్ నందు కూడా ఉద్యోగరీత్యా బాధ్యతలు స్వీకరించి ఉండినారు, తర్వాత ఎమ్మెస్ ఆర్థోపెడిక్‌గా రావడంతో పి.ఇ.ఎస్, కళాశాలలో చేరి విద్యను అభ్యసించదం జరిగింది.



# విద్యార్థులు వ్యవస్థాపకులుగా మారాలి

– వ్యవస్థాపనలతోనే సమాజాభివృద్ధి – జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు వ్యవస్థాపకులుగా మారితే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఎంటర్ ప్రేన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం, జిల్లాస్థాయి ప్రాజెక్టు ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వ్యవస్థాపక మనస్తత్వ ఆలోచనలను పెంపొందించు కోవాలని విద్యార్థులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ మరియు ఉద్యమ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా అన్నమయ్య జిల్లాలోని 40 పాఠశాలలలో 9 వ తరగతి విద్యార్థులకు వ్యవస్థాపక మనస్తత్వము అభివృద్ధి పరచే కార్యక్రమాన్ని అమలుపరిచామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సమాచార నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచనలు, సృజనాత్మకత వంటి నైపుణ్యాలు పెంపొంది విద్యార్థులు వ్యవస్థాపకులుగా రూపొందు తారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 40 పాఠశాలల నుండి విద్యార్థులు రూపొం దించిన ఉత్పత్తులను ఈ ఎక్స్పోలో ప్రదర్శించడం జరిగిందన్నారు. అత్యుత్తమ ఉత్పత్తులను తయారుచేసిన విద్యార్థులను ఎంపిక చేసి మేమెంటో, సర్టిఫికెట్ లను బహూకరించడమైనది. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ అజయ్ కుమార్‌బాబు,జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, జ్యూరీ సభ్యులు ఆంజనేయులు,శివలక్ష్మి,ఉద్యంజిల్లాకోఆర్డినేటర్‌కరీముల్లా, నాయకులు రామచంద్ర,ఆంజనేయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించిన యల్లటూరు శ్రీనివాసరాజు





**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** గత నెల 22వ తేదీన పుత్తనవారిపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం పాతకులకు విధతమే... ఈ ప్రమాదంలో మృతి చెందిన టిప్పర్ డ్రైవర్ రాజంపేట మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన సీమకుర్తి శివకుమార్ కుటుంబాన్ని బుధవారం జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు పరామర్శించారు. ఈ సందర్భంగా శివ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం శివ కుమార్ కుటుంబీకులతో, పిల్లలతో ఆయన మాట్లాడి శివకుమార్ మృతి తమను ఎంతో బాధిస్తోందని, మీరు ధైర్యంగా ఉండి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. మీకు ఎలాంటి సహాయం కావాలన్నా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి, తన తరఫున పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని శివకుమార్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు గ్రామానికి చెందిన కడకాల సుధాకర్, కుమార్, చింతల శివ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసిసిబి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ కె.అనురాధ పదవీ విరమణ

– ఘనంగా వీడ్కోలు పలికిన బ్యాంకు ఉద్యోగులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నీరుగట్టువారిపల్లి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ కె.అనురాధ పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా స్థానిక బ్యాంక్ బ్రాంచ్ నందు ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం జరిగింది.ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగస్తులు చిత్తూరు జిల్లా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు బ్రాంచ్ మేనేజర్ స్వర్ణలత ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగానిర్వహించిసన్మానించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా ఏ.జి.ఎం యోగేశ్వర్ రెడ్డి,చంద్రకళ, ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు రాష్ట్ర కార్యదర్శి బ్యాంక్ రెడ్డెప్ప,మాజీ నాయకులు లక్ష్మీపతిలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి మాట్లాడుతూ అనురాధ బ్యాంక్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు.బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సిబ్బందితో సమన్వయం చేసుకొని బ్యాంకును అభివృద్ధి పదంలో నడిపించడానికి డిపాజిట్ల సేకరణ, అప్పుల వసూళ్లతోపాటు రుణాలు పంపిణీలోను ఖాతాదారులు,రైతులు అభిమానాన్ని చూరగొన్నారని పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తితో బ్యాంకును లాభాల బాటలో



నడిపించాలని తెలిపారు.రాష్ట్రంలో 13 జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చిత్తూరు జిల్లా మూడవ స్థానంలో మంచి లాభాల్లో నడుస్తోందని వెల్లడించారు.కావున బ్యాంకు సిబ్బంది మరింతబాధ్యతగాసేవలు అందించెందుకుకృషి చేయాలని కోరారు. ఈనెల 13,14 తేదీల్లో జరగ బోవు 60వ సంవత్సరం డైమండ్ సెలబ్రేషన్లకు మన జిల్లా నుండి సుమారు 60 మంది హాజరవుతారని తెలిపారు.ముఖ్యంగా కొత్త పిఆర్సి,ఆప్కాబ్ సిబ్బందితో పాటు డిసిసి బ్యాంక్ సిబ్బందికి ఇవ్వాలన్నారు.ఈకార్యక్రమంలో నీరగట్టువారిపల్లి బ్రాంచ్ సూపర్వైజర్ రమణ,మరోబ్రాంచ్ నుండి శివారెడ్డి, చంద్రశేఖర్,లావణ్య, రాధారాణి, సోమశేఖర్ రెడ్డి,సొసైటీ సిబ్బంది కరుణాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# పుష్పపల్లకిపై ఊరేగిన రేణుక ఎల్లమ్మ...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :**
ములకలచెరువు మండలం, దేవులచెరువు గ్రామం, ఎర్రంరెడ్డిగారిపల్లి లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఉత్సవాలు గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహించారు.ఈ తిరుణాలలో భాగంగా బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకం నిర్వహించారు.రాత్రి సమయంలో అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పుష్ప పల్లకి ఎర్రంరెడ్డిగారిపల్లి, మావిళ్ళవారి పల్లి గ్రామాల్లో బాణసంచా పేలుస్తూ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదానంతో పాటు, అరటిమాను ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని ఊరేగింపు సందర్భంగా చెక్కభజనలు, కోలాటాలు నిర్వహించారు.ఈ ఉత్సవాలకు సమీప గ్రామల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి పల్లెకు త్రాగు నీటి సమస్య పరిష్కారం కోసం కృషి

టిడిపి నాయకులు యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ :**
మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ల ప్రత్యేక చొరవతో లక్కిరెడ్డి పల్లె మండలం వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్న ప్రతి గ్రామంలో బోర్లు వేయించి నీటి సమస్యకు పరిస్కరించేలా కృషి చేస్తున్నట్లు టీడీపీ నాయకులు యనమల మదన్ మోహన్ పేర్కొన్నారు. నిన్నటి దినం దాహార్తిని తీర్చాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టిన దప్పేపల్లి గ్రామం కొండవాండ్ల పల్లిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు యం పి డి వో ఉషారాణి ,ఆర్ డబ్ల్యుఎస్ ఎ ఈ కిషోర్ కుమార్ లతో కలిసి టిడిపి నాయకులూ మదన్ మోహన్ లు పర్యటించారు. అక్కడ నెలకొన్న నిటి ఎద్దడి సమస్యను స్థానిక నాయకులూ ఉమా మహేశ్వర రెడ్డి, రెడ్డయ్య రామంజులతో పరిష్కరించారు. కొండవాండ్ల పల్లిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్కీం బోరులో నీరు పుష్కలంగా ఉందని అదనంగా 3 నుండి 5 పైపులు ఏర్పాటు చేసినట్లయితే నిటి ఎద్దడిని నివారించా వచ్చునన్నారు.సత్వరమే కావాల్సిన పైపులను ఏర్పాటు చేయాలనీ ఆర్ డబ్ల్యుఎస్ ఎ ఈ కిషోర్ కుమార్ యం పి డి వో అధికారిని ఉషారాణి ఆదేశించారు.పల్లెలో నిటి ఎద్దడిని నివారించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేకమైన చొరవ చూపుతున్నారని, చిన్న చిన్న సమస్యలను పెద్దవిగా చూపించాల్సిన అవసరం లేదని టిడిపి నాయకులు యనమల మదన్మోహన్ తెలియజేశారు. కూటమి సంక్షేమం అభివృద్ధికి రెండు కళ్ళుగా పని చేస్తుందని వారు గుర్తు చేశారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకరంతో వారి సోదరులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి అద్వర్యంలో లక్కిరెడ్డి పల్లి మండలంలో అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో నడిపించాలా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు చిన్న రెడ్డన్న ఓబులేసు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవినేని వారి నూతన గృహప్రవేశానికి హాజరైన చమర్తి

**రాజంపేట,మేజర్ న్యూస్ :**
రాజంపేట పట్టణం,ఏబీఎన్ఆర్ కాలనీ, దేవినేని కృష్ణయ్య నాయుడు ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశానికి తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు.అనంతరం వారి స్వగృహం నందు జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యుల ఆదిత్యాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు స్వీకరించారు. అనంతరం దేవినేని వారి ఆత్మీయ విందులో ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోఆయనవెంట పలువురు పార్టీ ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాలలో విన్యాసాలు...ప్రమాదాలకు సంకేతాలు



బి.కొత్తకోటలో బైపాస్ రోడ్డులో ఒకే ద్విచక్ర వాహనంపై నలుగురు మైనర్లు వెళ్తున్న ఫోటో

– పోలీసులు హెచ్చరించిన తీరు మార్చుకోని యువత

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** అతివేగంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.పోలీసులు హెచ్చరించినా యువత తీరు మారలేదు.బి.కొత్తకోట పట్టణంలో స్కూళ్లు,కాలేజీలు వదిలితే అమ్మాయిలు ముందర స్టంట్ చేస్తూ ఒక ద్విచక్ర వాహనంలో ముగ్గురు లేక నలుగురు కూర్చొని వేగంగా నడపడమే కాకుండా మద్యం సేవించి మరి అరుపులు కేకలతో పాటు సైలెన్సర్లను కూడా గన్ షాట్ వచ్చే విధంగా ద్విచక్ర వాహనాలను రెడీ చేపించుకొని విన్యాసాలు చేస్తున్నారు.వీరి ఆగడాలను ఎవరన్నా ప్రశ్నిస్తే పెద్దంతరం,చిన్నంతరం లేకుండా వారిపైనే తిరుగుబడుతున్నారు.వీరి ఆగడాలతో మైనర్ బాలికలు అటు కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక ధైర్యంగా పోలీస్ స్టేషనుకి వెళ్లలేక వారి విన్యాసాలు చేస్తున్నప్పుడు తిట్టుకోవడం తప్ప ఏమి చేయలేకపోతున్నారని పలువురు బాలికలు చర్చించుకుంటున్నారు.ఇలా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న మైనర్లని గతంలో సీఐ జీవన్ గంగానాథ్ బాబు గుర్తించి వారితోపాటు వారి తల్లితండ్రులకు కూడా పోలీస్ స్టేషనుకు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినా తీరు మారలేదు. అదే యువకులు ఇంతకుమించి ఏమి చేయగలరని స్నేహితులతో కలిసి మాట్లాడుకోవడం శోచనీయం.ఈ మైనర్ బాలురు చదువుకపోవడంతోపాటు ఏ ఒక్క పనిచేయకుండా తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ద్విచక్ర వాహనాల్లో ర్యాష్ డ్రైవింగ్ చేసుకుంటూ తిరుగుతున్నారని పలువురు బైపాస్ రోడ్డు ప్రజలు తెలిపారు.ఈ విషయంపై జిల్లా ఎస్పీ స్పందించి బి.కొత్తకోటలో ర్యాస్ డ్రైవింగ్ చేసుకుంటూ ప్రజలను బాలికలను ఇబ్బంది పెడుతున్న వారి వివరాలను స్థానిక మండలంలోని ఎస్.ఇ.బి పోలీస్ వారి ద్వారా తెలుసుకుని సమస్య పరిష్కరించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రేపటినుండి శ్రీకోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాలు



**కురబలకోట, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కురబలకోట గ్రామం నందు వెలసిన శ్రీ కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాలు రేపటి నుండి అనగా శుక్రవారం అంకురార్పణతో ప్రారంభమై 14వ తేదీ వరకు 11 రోజులుపాటు ఉభయ దారులు కురబలకోట గ్రామ ప్రజల సహకారంతో, అత్యంత వైభవంగా నిర్వహించబడును. ప్రతిరోజు శ్రీ స్వామివారికి ఒక్కొక్క వాహనసేవచెయ్యడం జరుగుతుంది . ముఖ్యంగా 5వ తేదీ ధ్వజారోహణము, 9వ తేదీ మోహిని ఉత్సవము, గజవాహనము 10వ తేదీ శ్రీ స్వామివారి కల్యాణోత్సవము,గరుడసేవ11వతేదీబ్రహ్మ రథోత్సవము అత్యంత వైభవంగా జరుగును. 14వతేదీశయనోత్సవంతో ఈ ఉత్సవాలు పూర్తిఅవుతాయి . కనుక భక్తాదులందరూఈఉత్సవాల్లో పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావలెనని ఆలయ ఈఓ శ్రీమతి మంజుల తెలియజేశారు.



## ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రైతుల కోసం తోటల సాగు ప్రోత్సహించే ప్రతిష్టాత్మక పథకం

**కేవిపల్లి మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద తోటల సాగు కార్యక్రమంను ఆర్థిక సంవత్సరం 2025-26 కోసం ప్రారంభించింది. ఈ కార్యక్రమం గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలను అందించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా స్థిరమైన తోటల సాగు విధానాలను ప్రోత్సహించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది.ఈ పథకాన్ని లబ్ధిదారుల అర్హతను తోటల సాగు పథకానికి లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభ ద్వారా నిర్వహించబడుతుంది. గ్రామ పంచాయతీ ఆమోదం పొందాలి.షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు గిరిజన ,గుర్తింపు పొందని తెగలు పేదరిక రేఖకు దిగువనున్న కుటుంబాలు,మహిళా ప్రధాన కుటుంబాలు ,శారీరక వైకల్యంతో ఉన్న కుటుంబాధితులు ,భూ సంస్కరణల లబ్ధిదారులు,ప్రధాన్ మంత్రీ ఆవాస్ యోజన-గ్రామీణ లబ్ధిదారులు ఉపాధి హామీ కార్డు కలిగిన చిన్న రైతులుప్రతి కుటుంబం కనీసం 0.25 ఎకరములు మరియు గరిష్టంగా 5 ఎకరములు వరకు తోటల సాగు చేయడానికి అర్హత పొందుతుంది. ఈ పథకంలో పలు రకాల తోటల పంటలు మరియు ఇతర సాగు పంటలు ఉంటాయి, వీటికి 2 నుండి 3 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చుకు ఆర్థిక మద్దతు లభిస్తుంది. ఈ



ఖర్చులోరోజుకు307వేతనం మెటీరియల్ వ్యయం ఇవ్వబడుతుంది,తద్వారాగ్రామీణ కార్మికులకు స్థిరమైనజీవనోపాధిఅవకాశాలు అందించబడతాయి.
ప్రధానమైన పంటలు,వ్యయ అంచనాలు : ఈ పథకం కింద కిందివి కొన్ని ప్రధాన పంటలు : 1. మామిడి: రూ.1,09,950 (0.25 ఎకరం నకు) ఎ పని వ్యవధి: 3 సంవత్సరాలు 2. జీడి: రూ.98, 684 (0.25 ఎకరం నకు) ఎ పని వ్యవధి: 3 సంవత్సరాలు 3. జామ: రూ.1,46,311 (0.25 ఎకరం నకు) ఎ పని వ్యవధి: 3 సంవత్సరాలు 4. కొబ్బరి: రూ.99,183 (0.25 ఎకరం నకు) పని వ్యవధి: 3 సంవత్సరాలు 5. దానిమ్మ: రూ.2,28, 304 (0.25 ఎకరం నకు) పని వ్యవధి: 3 సంవత్సరాలు 6. డ్రాగన్ ఫ్రూట్: రూ.2,00,714 (0.50 ఎకరం నకు) పని వ్యవధి: 3 సంవత్సరాలు 7. సిల్వర్ ఓక్: రూ.1,52,295 (0.25 ఎకరం నకు) పని వ్యవధి: 3 సంవత్సరాలు 8. పనస: రూ.1,12,520 (0.25 ఎకరం నకు) పని వ్యవధి: 3 సంవత్సరాలు 9. ఆయిల్ పామ్: రూ.55,731 (0.25 ఎకరం నకు) పని వ్యవధి: 3 సంవత్సరాలు 10. రబ్బరు తోట: రూ.1,75,485 (0.25 ఎకరం నకు) పని వ్యవధి: 3 సంవత్సరాలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద తోటల సాగు పథకం గ్రామీణ ఉపాధిని పెంచి, పర్యావరణ స్థిరత్వాన్ని మెరుగు పరిచి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి రూపొందించబడింది. ఈ కార్యక్రమం పండ్ల ఉత్పత్తిలో స్వావలంబన పెంపొందించడానికి, హరిత కవచాన్ని పెంచడానికి, మరియు వ్యవసాయ ఆధారిత ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి సహాయపడుతుందని ఈ పథకంలో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన గ్రామీణ కుటుంబాలు తమ సంబంధిత గ్రామ పంచాయతి ఫీల్డ్ అసిస్టెంట్ ను సంప్రదించాల్సిందిగా పీలేరు మండల ఎంపీడీవో జి.శివశంకర్ ఏ.పి.ఓ ఎం.అశోక్ రెడ్డి తెలిపారు.

## భవన కార్మికులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోండి




**పీలేరు మేజర్‌న్యూస్ :** కార్మిక శాఖ, ఉమ్మడి చిత్తూరు జిల్లా మరియు కార్మిక శాఖ, అన్నమయ్య జిల్లా వారి సూచనల ప్రకారంగా, జిల్లా బాధ్య అధికారి-కార్మిక శాఖ, రాయచోటి మరియు సహాయ కార్మిక కమీషనరు, మదనపల్లె వారి ఉత్తరువును అనుసరించి జిల్లాలోని అన్ని కార్మిక మరియు వ్యాపార సంఘాలకు ప్రస్తుతం వేసవి ఉష్ణోగ్రతలు తీవ్ర రూపం దాలుస్తున్న నేపథ్యంలో అన్ని రకాల కార్మికులు వడ దెబ్బ నుంచి ముందస్తు చర్యలను పాటించవలసినదిగా సహాయ కార్మిక అధికారి శ్రీ ఆనంద బాబు బహుజన బిల్డింగ్ వర్కర్స్ అస్సొసియేషన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు శ్రీ ఏ.బలరాం ఈ కార్యక్రమంలో భాగంగా పీలేరు పట్టణం లోని పలు ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి, భవన నిర్మాణ కార్మికులకు నీరు, మజ్జిగ పాకెట్లను సరఫరా చేసారు. ఈ సందర్భంగా సహాయ కార్మిక అధికారి శ్రీ అనంద బాబు మాట్లాడుతూ, భవన్ నిర్మాణ కార్మికులు ప్రస్తుతమున్న ఎండ తీవ్రతల వలన వడ దెబ్బ తగలకుండా తగు జాగ్రలను తీసుకోవలి అని చెప్పారు. అదే విధంగా భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వ గుర్తింపు కార్డులు తీసుకొని పలు సంక్షేమ పథకాల లబ్ది పొందాలని తెలిపారు. అన్ని రకాల అసంఘటిత కార్మికులు ఈ శ్రమ లేబర్ కార్డులు పొంది రూ.2 లక్షల ఉచిత ప్రమాద భీమా లో చేరాలని తెలిపినారు.శ్రీ ఏ.బలరాం మాట్లాడుతూ సహాయ కార్మిక అధికారి వారు చెప్పిన విధంగా కార్మిక శాఖ అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు పొందాలంటే తప్పని సరిగా లేబర్ కార్డులు విధిగా అందరు కార్మికులు పొందాలని చెప్పారు. వడదెబ్బ తగలకుండా ప్రభుత్వం ఇచ్చిన సూచనలను పాటించాలని మరియు లేబర్ కార్డుల రెన్యూవల్ ను సకాలంలో చేసుకోవాలని తెలిపారు. భవన కార్మికులకు నీరు మరియు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ప్రస్తుతం వేసవి ఉష్ణోగ్రతలు తీవ్ర రూపం దాలుస్తున్న నేపథ్యంలో అన్ని రకాల కార్మికులు వడ దెబ్బ నుంచి ముందస్తు చర్యలను పాటించవలసినదిగా కోరుచున్నాము. 1)ఉదయం 11 గంటలనుంచి సాయంకాలం 4 గంటల మధ్యలో అతి జరూరు అయితేనే ఆరుబయట తిరగండి,2)తలపై టోపీ/తెల్లని లేదా లేత రంగు బట్టను కట్టండి,3) రోజుకు కనీసం 3 లీటర్ల నీరు త్రాగండి,4) అనారోగ్యం ఉన్న కార్మికులు వీలయినంతగా ఎండలో పని చేయటం తగ్గించుకోండి, 5) బయట తిరిగిన తర్వాత వాంతులు, తల తిరగటం జరిగితే వెంటనే డాక్టరుని సంప్రదించండి. 6) వీలయినంతగా ఉప్పు కలిపిన మజ్జిగ, ఓ.ఆర్.ఎస్, గ్లూకోసు నీళ్ళు త్రాగండి. 7) మద్యం, టీ, కాఫీ, కూల్ డ్రింకులు త్రాగకండి,8) మిత ఆహారం/శాఖాహారం తీసుకోండి,9) మాంసం వినియోగం తగ్గించండి. 10) పళ్ళు, ఆకుకూరలు భోజనంలో ఉండేలా చూసుకోండి. 11) ఎండ తీవ్రత గురించి తెలుసుకొనుటకు తరచూ రేడియో ద్వారా, టీవీ ద్వారా, సోషల్ మీడియా ద్వారా సమాచారాన్ని తెలుసుకోండి12) మీ యజమానిని అడిగి మధ్యాహ్న సమయాల్లో కాస్త ఎక్కువగా విశ్రాంతి విరామం తీసుకోండి.

## ఈనెల 5న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ ఫేర్వెల్ డే

– హాజరు కానున్న సినీ ప్రముఖులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం, అంగళ్లుకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 5వ తేదీ శనివారం జరుగు ఫేర్వెల్ డే పార్టీ నందు పాల్గొనడానికి సినీ ప్రముఖులు ఏఎల్ సిసి (ఏ యూనివర్సల్ బ్యాచిలర్) సినిమా హీరో జేపీ నవీన్,స్క్రీన్ ప్లే,డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ డాక్టర్ కోలా లేలీధర్ రావు నటీ నటులు శ్రీనివాస రెడ్డి,ధనుష్ దేవరకొల్లి, కమల్ రెండవ హీరోయిన్ నేత్ర పాల్గొన నున్నారు.ఈ కార్యక్ర ˇమంలో ఏఎల్‌సిసి సినిమా టీజర్ రెండు సినిమా పాటలను విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు రిలీజ్ చేయబోతున్నారు.ఈ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్ప తెలియజేశారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలి

**– ఈ బిల్లుకి తెలుగుదేశం,జనసేనలు మద్దతు తెలపడం దురదృష్టకరం – మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆరోపణలు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ముస్లింల మనోభావాలను దెబ్బతీసే వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులైన తెలుగు దేశం,జనసేన పార్టీలు వ్యతిరేకించాలని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు.ముస్లింలకు అన్యాయం చేసే బిల్లుకు మద్దతునిస్తే ముస్లిం సమాజ ద్రోహులుగా మిగిలిపోతారని మీడియాతో మాట్లాడుతూ హెచ్చరించారు.రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీలోని ముస్లిం ప్రజాప్రతినిధులు,నాయకులు వక్ఫ్ బిల్లుపైన వైఖరిపైన ఎలా స్పందిస్తారు,వ్యతిరేకిస్తారా మీకు ధైర్యం వుంటే వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ పదవులకు రాజీనామా చేస్తారా అని సూటిగా ప్రశ్నించారు.మద్దతు ఇచ్చే విషయంలో మీవైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.వక్ఫ్ సవరణ చట్టం 2024 బిల్లును లోక్‌సభలో ప్రవేశపెడుతున్న సమయంలో కేంద్రంలోని కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులైన వివిధ పార్టీల నాయకులు పలు రకాలుగా ఆవాస్తవాలు ప్రచారం చేస్తూ వక్ఫ్ చట్టాన్ని వక్రీకరిస్తున్నారని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.వక్ఫ్ బోర్డు గనుక ఒక నిర్ణయం తీసుకుంటే దాన్ని దేశంలోని కోర్టులో సవాల్ చేసేందుకుగాను అవకాశం లేదని టైమ్స్ నౌ సమ్మిట్ 2025 లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అన్నారని ఇది వాస్తవ విరుద్ధమన్నారు.వాస్తవానికి వక్ఫ్ చట్టంలో ఒకసారి ఎవరైనా తమ ఆస్తులను తమ ఇష్టానుసారం అల్లా పేరిట,ముస్లింల సంక్షేమం కొరకు వక్ఫ్ సంస్థకు దానంగా ఇచ్చిన తరువాత తిరిగి వాటిని తీసుకునే హక్కు వారికి కూడా ఉండదని వివరించారు. వక్ఫ్ చేసే ముందే తన ఆస్తులనుపై అంశాన్ని ధ్రువీకరించుకొని వక్ఫ్ చేస్తారు.తమ ఆస్తిని వక్ఫ్ చేసిన వారికే తిరిగి తీసుకునే హక్కు లేనప్పుడు,అటువంటి ఆస్తిని ఆక్రమించుకున్న ఆక్రమణదారులకు ఎలా ఉంటుందని, వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూవివాదాలు పరిష్కారం కొరకు ఎండోమెంట్ వారికి ఏవిధమైన చట్టాలు వర్తిస్తాయో వక్ఫ్ బోర్డుకు కూడ అటువంటి చట్టవిధానాలే అమల్లో ఉన్నాయని వెల్లడించారు.వక్ఫ్ బోర్డు ఒక నిర్ణయం తీసుకుంటే దేశంలోని ఏకోర్టులో సవాలు చేసే అవకాశం లేదనే చట్టం వక్ఫ్ చట్టంలో ఏసవరణలో ఉందో కేంద్ర హెూంశాఖ మంత్రి దేశ ప్రజలకు ఆయా సెక్షన్లతో ఆ యొక్క చట్టం విపులంగా ప్రజాక్షేత్రంలో వివరించాలని సూచించారు.దేవాదాయ శాఖకు చెందిన వివాదాలు పరిష్కారం కొరకు బాధితులు ఏ విధంగా అయితే ఎండోమెంట్ ట్రిబ్యునల్ ను ఆశ్రయిస్తారో,అదే విధంగా వక్ఫ్ కు చెందిన వివాదాలు పరిష్కారం కొరకు బాధితులు కూడ వక్ఫ్ ట్రిబ్యునళ్లను ఆశ్రయిస్తారు. ఎండోమెంటుకి ట్రిబ్యునల్ కావాలి.వక్ఫ్ కు అవసరం లేదు అనుకోవటం ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. దేవాదాయ శాఖలో అన్యమతస్తులు ఉద్యోగస్తులుగా కాదు కదా భూములు కౌలుకు ఇవ్వకూడదు షాపుల్లో అద్దెకు ఉండకూడదు,వక్ఫ్ భూములు అన్య మతస్తులు కౌలుకు తీసుకోవచ్చు.ఈ వెసులుబాటు వక్ఫ్ చట్టం కల్పిస్తుంది, సగానికిపైగా వక్ఫ్ భూములలో అన్యమతస్తులే కౌలుదారులుగా ఉన్నారనే విషయాన్ని స్పష్టం చేశారు.దేవాదాయ పాలకవర్గాల్లో హిందూయేతరులు ఉండరాదు.వక్ఫ్ పాలకవర్గాల్లో ముస్లిమే తరులు ఉండవచ్చు ఇదేమిచట్టం ,ఇటువంటి అంశాలను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజానీకంతో చర్చించి ప్రజల్లో అవగాహన కల్పించి,ఆ తరువాత ప్రజా ఆమోదం మేరకు వక్ఫ్ సవరణ చట్టం 2024 పార్లమెంటు ఉభయ సభల్లో ప్రవేశపెట్టాలని, లేనిపక్షంలో ప్రచారం చేస్తున్న అవాస్త వాలను,వాస్తవాలుగా భావించే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటువంటి బిల్లుకు ఎన్డీఏ భాగస్వామ్య మైన టిడిపి,జనసేన పార్టీలు మద్దతు ఇవ్వడం ముస్లిం సమాజానికి ద్రోహం చేసినట్టే అవుతుందని,రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సిఎం చంద్రబాబు నాయుడు ముస్లింలకు ఇచ్చిన హామీ మేరకు వక్ఫ్ ఆస్తుల రక్షణ కొరకు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలని యావత్తూ ముస్లిం సమాజం కోరుతుందన్నారు.టిడిపి వక్ఫ్ సవరణ చట్టం – 2024ను పార్లమెంటుఇరుసభలలోవ్యతిరేకించిముస్లింలకు న్యాయం చేయాలని లేని పక్షంలో ముస్లింల తీవ్ర వ్యతిరే కత టిడిపి ,జనసేన ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరి ంచారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు,3వ వార్డు నూర్,యాసీన్, జబీ,యూనస్, ముజీబ్,షానవాజ్,సాదిక్,నవాజ్,అబ్దుల్లా,తాజ్,నూర్ మొహి ద్దీన్,ఎం.కేశవ,బషీర్,వినుథాబాయ్ పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

**– కోనేటి సులోచనను ఘనంగా సన్మానించిన శ్రీవారి నగర్ వాసులు**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అనపగుట్ట,శ్రీవారి నగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న బోయకొండ గంగమ్మ ఆలయ నిర్మాణానికి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ (హెచ్ఆర్ పిసిపి) స్టేట్ వైస్ చైర్ పర్సన్,డాక్టరేట్ గ్రహీత కోనేటి సులోచన రూ.50 వేలు విరాళం అందజేశారు.బుధవారం తన నివాసంలో ఆలయ నిర్మాణ కమిటీ,శ్రీవారి నగర్ వాసులకు ఈమొత్తాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కోనేటి సులోచన మాట్లాడుతూ నూతన ఆలయాల నిర్మాణం,పలు ఆలయాల పునర్నిర్మాణానికి తనవంతు సహాయ, సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో శ్రీవారి నగర్ నందు నిర్మిస్తున్న బోయకొండ గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులోను ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని స్పష్టం చేశారు.ఆలయాల అభివృద్ధిలో తాను భాగస్వామ్యం కావడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.ఇందులో భాగంగా శ్రీవారి నగర్ వాసులు ఆమెను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ బోయకొండ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేసిన కోనేటి సులోచనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఆమె చేస్తున్న సేవలను గుర్తించి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డాక్టరేట్ అందజేయడం శుభసూచకమన్నారు.భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరుకున్నారు.అలాగే ఆ బోయకొండ గంగమ్మ ఆశీస్సులు కోనేటి సులోచన కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ (టిటిడి),పూజారి సురేంద్ర,శ్రీకంఠ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,రమేష్ రెడ్డి,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,మద్దిరెడ్డి నాగార్జున,వెంకటరమణారెడ్డి,ప్రసాద్‌రెడ్డి,కిషోర్,ముట్ర వెంకటరమణారెడ్డి,ఏ.శంకర్ రెడ్డి శ్రీవారి నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షులు చొరవతో పార్టీ కార్యకర్తలకు చేయూత

**– అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ వెల్లడి**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న బాధితులకు బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ అందజేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గం, కుర బలకోట మండలం, అంగళ్లులోని సురేంద్ర యాదవ్ తన కార్యాలయం నందు బాధితునికి చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడివైద్యంచేయించుకున్న తెలుగుదేశం పార్టీ అంగళ్ళు 232 బూత్ ఇంచార్జి నయపు లక్ష్మన్నకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ చొరవతో వైద్య ఖర్చులను చెక్కు రూపంలో ఆర్థిక సహా యాన్ని అందజేశామని తెలిపారు. పేదలకు అనారోగ్యం చేస్తే కూటమి ప్రభుత్వంలో సియం సహాయ నిధి ద్వారాఆయా కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగాముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసులు యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**– పోలీస్ స్టేషన్లలో ఎస్సీ,ఎస్టీ డీఎస్పీలను నియమించాలి – బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 సంవత్సరంలో గుట్టుచప్పుడు కాకుండా 98 మంది ఎస్సీ,ఎస్టీ స్పెషల్ పోలీస్ స్టేషన్ల డిఎస్పీలను రాష్ట్ర వ్యాప్తంగా పోస్టింగులను రద్దు చేసిందని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు ఆరోపించారు. బుధవారం స్థానిక మెట్రో కాంప్లెక్స్ నందు గల బహుజన సేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు మాట్లాడుతూ స్పెషల్ డిఎస్పీల వ్యవస్థను ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని బలపరచడానికి,ఎస్సీ,ఎస్టీ బాధితులకు మెరుగైన సత్వర న్యాయాన్ని అందించడానికి,పటిష్టంగా ఈ చట్టాన్ని అమలు చేయడానికి జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల ద్వారా 2014వ సంవత్సరంలో ఈ స్పెషల్ డిఎస్పీల వ్యవస్థను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ఎస్సీ,ఎస్టీ సెల్ డిఎస్పి లను 2024లో పోస్టింగులు రద్దు చేసినప్పటికీ కొత్త ప్రభుత్వం బాధ్యతలు తీసుకున్న తర్వాత ఈ విషయం వారికి తెలిసిన,ఏమాత్రం సమస్య పరిష్కార దిశగా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై గత నెలలో డీజీపీని కలిసి వారి దృష్టికి సమస్యను తీసుకెళ్లిన పట్టించుకోలేదని,అనంతరం ఢిల్లీలో జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి,డీజీపీకి ఈ విషయం పట్ల లేఖ రాయించి సమస్య పరిష్కరించమని సూచించామన్నారు.అలాగే రాష్ట్ర హెూంమంత్రి అనితను కలిసి రాతపూర్వకంగా మరియు రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ కేసుల పట్ల,పోలీసుల తీరు పట్ల,ఎస్సీ,ఎస్టీ సమాజానికి జరుగుతున్న నష్టం పట్ల పూర్తిగా తెలియజేశామని వెంటనే ఎస్సీ ఎస్టీ స్పెషల్ పోలీస్ స్టేషన్లకు డిఎస్పీ లకు పోస్టింగులు ఇచ్చి పటిష్టం చేయాలని కోరామన్నారు. దీనిపై హెూం మంత్రి స్పందిస్తూ కాస్త సమయం అడిగారని ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక పోలీస్ స్టేషన్ల వ్యవస్థ నిర్వీర్యం అయిపోతున్న ఏమాత్రం ప్రభుత్వం పట్టించు కోవట్లేదన్నారు. పోలీస్ వ్యవస్థలో నిశ్శబ్దంగా జరిగిన సంచలనమైన విషయం ఏదైనా ఉందంటే అది 98 మంది డిఎస్పీలను గుట్టుచప్పుడు కాకుండా,పోస్టింగులు ఇవ్వకుండా ఎస్సీ,ఎస్టీ సెల్ వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనన్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో రాష్ట్రంలో డిఎస్పీలకు పోస్టింగులు లేక,ప్రమోషన్లలో ఉన్న సీఐలకు డిఎస్పీలుగా పదోన్నతులు రావడం లేదని,దీనిపై ప్రభుత్వం ఏమీ చేయలేని స్థితిలో ఉందన్నారు.కావున సత్వరమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్య పట్ల చొరవచూపి ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని, ఎస్సీ ఎస్టీ బాధితుల పరిరక్షణ కోసం పటిష్టంగా ఏర్పాటు చేసిన ఎస్సీ,ఎస్టీ సెల్ డిఎస్పీల వ్యవస్థని పునరుద్ధించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యను పరిష్కారం చేయకుండా, చట్టాన్ని నీరు కార్చేరకంగా ప్రభుత్వం వ్యవహరిస్తే తప్పకుండా తిరుగుబాటు ఉద్యమం తప్పదని,అందుకు రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ సంఘాలు,ప్రజా సంఘాలను, కలిసొచ్చే రాజకీయ పార్టీలను ఏకం చేసి విజయవాడ నడిబొడ్డున మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోబహుజనసేన రాష్ట్ర నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి,జిల్లా నాయకులు కొమ్ము హరిబాబు,ఎస్టినాయకులుమూడేరూపనాయక్, రాఘవేంద్రయాదవ్,మహిళా నాయకు రాలు మేరీ,గాంధీ పురం లారా,సొట్టరెడ్డిశేఖర్,భానుప్రకాష్,అలీ,మావిళ్ళ వెంకటేష్, రామచంద్ర, బహుజనసేన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

– గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ సతీమణికి చెక్కు అందజేసిన జిల్లా ఎస్పి

– అంకిత భావంతో విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది మరణించడం భాదాకరం – జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని పెనగలూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గురుమూర్తి ఫిబ్రవరి 24న గుండె పోటుతో మరణించారు. వారి సతీమణి అమరావతికి బుధవారం నాడు ఐడీఆర్ఎఫ్ ఫండ్ నుండి లక్ష రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సతీమణి, వారి కుటుంబ సభ్యులతో ఎస్పీ మాట్లాడారు. వారి పిల్లల చదువుల గురించి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతోవిధులునిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అటువంటివారికుటుంబాలకుపోలీస్‌శాఖఎల్లప్పుడుఅండగా ఉంటుంద న్నారు. మనం అందరం ఒక పోలీసు కుటుంబమని ఏదైనా సమస్య వచ్చిన,ఏసహాయం కావాలన్నా తమ దృష్టికి తీసుకొని రావాల న్నారు. వాటిపై తక్షణం స్పందించి ఆ సమస్య పరిష్కరానికి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్‌త్వరితగతినఅందేలాచూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ బి.కృష్ణుడు , మృతుడి భార్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాయచోటి ఏరియా ఆసుపత్రికి ట్రామా కేర్ సెంటర్ మంజూరు

వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి నేతలు




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి నియోజవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాలలోని సుమారు 14 మండలాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న రాయచోటి ఏరియా ఆసుపత్రికి ట్రామాకేర్ సెంటర్ మంజూరు చేయడం హర్షినియమని బిజెపి నేత డాక్టర్ పాలాగిరి శ్రీనివాస కుమార్ రాజు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కడపకు వచ్చిన సందర్భంగా స్టేట్ గెస్ట్ హౌస్ లో బిజెపి నేతలు డాక్టర్ శ్రీనివాస్ కుమార్ రాజు,రేపన శివప్రసాద్, లోకేష్ వర్మ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అత్యంత వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి నియోజకవర్గంలో తరచూ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని,ఏరియా ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ లేకపోవడం వల్ల చాలా మందికి ప్రమాదాలు జరిగిన వెంటనే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న సమయంలో మృత్యువాత పడుతున్నారని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ద్వారా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ రాయచోటి ఏరియా ఆసుపత్రికిట్రామాకేర్‌సెంటర్ మంజూరు చేయడం మాకెంతో సంతోషంగా ఉందన్నారు.భవిష్యత్తులో ఒకసారి రాయచోటికి వచ్చి ఏరియా ఆసుపత్రికిపరిశీలించినెలకొన్నసమస్యలనుపరిష్కరిం చాలని ఆయనకు విన్నవించారు. ఇందుకు స్కానుకూలంగా స్పంది ంచిన ఆరోగ్య శాఖ మంత్రి సతీష్ కుమార్ త్వరలోనే రాయచోటికి వచ్చి వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పేద ప్రజలకు అవసరమైన మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలియజేశారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కాలవపల్లి ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మండల విద్యాశాఖ అధికారి ఎన్. వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పాఠశాలఎస్‌ఎంసిసభ్యులు,తల్లిదండ్రులు,గ్రామప్రజల భాగస్వామ్యం తో ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఉపాధ్యాయులు నాగ మోహన్ రెడ్డి, నవీన కుమారి దంపతులు పాఠశాలకు ఒక్క రోజు కూడా గైహాజరు కాకుండా హాజరు అయిన విద్యార్థులకు 516 రూపాయల నగదు బహుమతిగా 16 మంది విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్బంగా మండల విద్యాశాఖదికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇలా ప్రోత్సాహం ఇవ్వడం అభినందనీయం అని, స్ఫూర్తి దాయకం అని వారి సేవలను అభినందించారు. విద్యార్తులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు సమయపాలనతో చదువుతూ మంచి ఉత్తీర్ణత శాతంసాధించాలన్నారు.అనంతరం విద్యార్థులు పలు సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రు లు పాఠశాలకు కావలసిన అదనపు తరగతి గదుల కొరత తీర్చేలా తగిన ఏర్పాట్లు చేస్తే పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చవచ్చని తెలిపారు. అలాగే విద్యార్థుల సంఖ్య ను కూడా మరింత పెంచాలని సూచించారు. మండలంలోని ప్రతి పాఠశాల సిబ్బంది ఇదే విధంగా క్రమశిక్షణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఇటీవల పదవీ విరమణ పొందిన పాఠశాల ఉపాధ్యాయుడు రెడ్డెప్ప ను శాలువాతో సన్మానించి, పూల మాలతో సత్కరించి అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలోమండలవిద్యాశాఖఅధికారి2శంకరయ్య,ప్రధానోపా ధ్యాయులు అర్జున్ నాయక్, చైర్మన్ అంజి బాషా, సర్పంచ్ మహబూబ్ బాషా, ఆనంద్ రెడ్డి, రమణ,హరిబాబు, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

# వైకాపా నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**కలికిరి మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ సీనియర్ నాయకుడు ఆర్ సురేంద్ర రెడ్డిని అరవవాండ్లపల్లి లోని తన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి, నల్లారి తిమ్మా రెడ్డితో కలసి పరామర్శించారు. బుధవారం ఉదయం మండలంలోని అరవ వాండ్లపల్లికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను పరామర్శించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం 11:00 గంటలకు కలికిరి పట్టణం బీడి కాలనీ నందు వైకాపా నాయకుడు భాను ప్రకాష్ ఇటీవల నూతన గృహ ప్రవేశం చేసిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలుసుకుని వారిచే క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతల రమేష్ రెడ్డి, సమాచార హక్కు చట్టం నియోజకవర్గం అధ్యక్షుడు మద్దిరాల మల్లికార్జున, మాజీ ఎంపిటిసి వేంపల్లి ఖాదర్ భాషా, తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం అంటే అంత అలుసా

చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అసంపూర్ణంగా సమాచార హక్కు చట్టం బోర్డు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలు సబ్ రిజిస్టర్ కార్యాలయము అధికారులకు సమాచార హక్కు చట్టం పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారుఅందువలనతీవ్రవిమర్శలకు తావిస్తుంది ఒక కార్యాలయ సమాచారం కావాలి అంటే ఎవరికి మనం దరఖాస్తు చేసుకోవాలి ఆ కార్యాలయంలో అని విషయంపై పూర్తి వివరాలతో ప్రతి ప్రభుత్వ కార్యాలయాల దగ్గర సమాచార హక్కు చట్టం బోర్డు ఉంటుంది ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ ఆదేశాలతో ఈ సూచిక బోర్డు ఏర్పాటు కావడం జరుగుతుంది కానీ చిట్వేలి సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యానికి సమాచార చట్టం కార్యాలయంలో ఎక్కడో మూలన పడి ఉండడంచాలాబాధాకరంతక్షణమే కార్యాలయ అధికారులు స్పందించి సమాచార హక్కుచట్టంసూచికబోర్డును ఏర్పాటు చేయవలసిందిగాప్రజలుడిమాండ్ చేస్తున్నారు ప్రభుత్వఆదేశాలనుపాటించకపోవడం కూడా ఒక విధంగానిబంధనలకు వ్యతిరేకంగా వ్యవ హరించడమేననిప్రజలు చర్చించుకుంటున్నారు


# శ్రీరాముని బ్రహ్మోత్సవాలకు నాగబాబునీ ఆహ్వానించిన చెంగారి

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ తరపున శాసనమండలి సభ్యునిగా కొణిదెల నాగబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని, ఆయనకి శుభాకాంక్షలు తెలియజేసి దక్షిణాది అయోధ్య ఒంటిమిట్ట శ్రీ కొందండ రాముల వారి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికని ఆయనకి రాయలసీమ జోన్ ఎన్నికల కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్ అంద జేశారు.ఉమ్మడి కడప జిల్లాలోని జనసేన పార్టీస్థిగతులను మరియు అయనకు పలు ప్రజా సమస్యలను వివరించినట్లు చెంగారి శివ ప్రసాద్ తెలియజేసారు.



# ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో సిమెంట్ బెంచి ఏర్పాటు : మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీలోని పార్వతీపురం గ్రామంలో వున్న (యస్.పి.బి.వి.డి) ప్రభుత్వ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో విద్యార్దిని, విద్యార్దుల కోసం వచ్చే తల్లిదండ్రులు, మహిళలు, వృద్దుల సౌకర్యార్థం మన ఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన కీ.శే శ్రీమతి మందూరు సరస్వతి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు డాక్టర్ మందూరు చంద్రశేఖర్ సహకారంతో ఐదువేల రూపాయల విలువ చేసే సిమెంట్ బెంచ్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మధుసూదన మాట్లాడుతూ మనఊరికోసం స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను అభినందిస్తూ సమాజంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మనఊరికోసం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్, సభ్యులు దేరంగుల శ్రీకాంత్, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్దులు పాల్గొన్నారు.





## పంచాయతీకి సంత వేలంపాట ద్వారా ఆదాయం

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మేజర్ పంచాయతీ ప్రతి సోమవారం బుధవారం జరిగే కూరగాయల పశువుల సంత వేలంపాట ద్వారా పంచాయతీకి 23 లక్షల 20 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈఓపిఆర్డి సురేష్ బాబు తెలిపారు సోమవారం జరిగే కూరగాయల సంత రెడ్డి చర్ల వెంకటరమణ 16 లక్షల 75 వేలకు పాట తగ్గించుకోగా బుధవారం జరిగే పశువుల సంత 6 లక్షల 45 వేల రూపాయలకు గొడుగు నారాయణ పాట దక్కించుకున్నారు గత ఏడాది కూరగాయల సంత 17 లక్షలు పశువుల సంత 7 లక్షల రూపాయలకు పాట పాడగా ఈ ఎడాది అంతకంటే తక్కువ పాట పాడి దక్కించుకున్నారు జిల్లా డిపిఓ మస్తాన్ వలి ఆధ్వర్యంలో ఈ వేలం పాట నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రామచంద్ర రామ్మోహన్లు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తతో ఎరువులు తయారు చేయాలి



**సుండుపల్లె మేజర్ న్యూస్:**గ్రామపంచాయతీలో తడి పొడి చెత్తను వేరుచేసి ఎరువులు తయారు చేయాలని డిఎల్పిఓ మస్తాన్ వలి తెలిపారు. బుధవారం సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని డంపింగ్ యార్డ్‌వద్ద స్వర్ణ ఆంధ్రస్వేచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయితీ కార్యదర్శులు, పంచాయతీ సహాయకులు, పంచాయతీ కార్మికులకు గ్రామపంచాయతీలో పారిశుద్ నిర్వహణపైన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో ప్రతిరోజు తడి చెత్తను సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి ఎరువులు తయారు చేయాలన్నారు. అలాగే పొడి చెత్తను వారానికి ఒకసారి తప్పనిసరిగా తరలించాలన్నారు. సేకరించిన చెత్తతో ఎరువులు తయారుచేసి రైతులకు విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు ఆనంద్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రెండవ బహుమతి సాధించిన మహిక్షిత్ రెడ్డి




**చిట్వేలి మేజర్ న్యూస్:** చిట్వేలి మండలం సి.ఎం.రాచపల్లి పంచాయితి అలువెలు మంగాపురం కుచెందిన మనురు. మహిక్షిత్ రెడ్డి నేషనల్ స్పేస్ సొసైటీ నిర్వహించిన మరియు గతంలో నాసా అమెస్ రీసెర్చ్ సెంటర్ స్పాన్సర్ చేసిన ప్రతిష్టాత్మక గెరార్డ్ కే. ఓనిల్ స్పెస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో ప్రపంచంలో రెండవ బహుమతి నిసాధించడం చిట్వేలిమండలానికిగర్వకారణమని వైఎస్ ఆర్సీపీ మండల కన్వీనర్ చెవ్వు. శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఈసందర్భంగా బుధవారం విద్యార్థి మహిక్షిత్ రెడ్డి మాట్లాడుతూ తాను నెల్లూరులోని ఇథాకఇంటర్నేషనల్ స్కూల్లో 10వతరగతి చదువుతున్నానని తెలిపారు. నేను ప్రపంచంలో రెండవ బహుమతి సాధించడం గర్వంగా ఉందన్నారు.ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం,నాకు మార్గానిర్ధేశంచేసిన ఇథాకఇంటర్నేషనల్ స్కూల్ఉపాధ్యాయులు (నాగురువులు)శేషగిరి, కమల్ కిషోర్ లయొక్క తిరుగులేని మార్గానిర్ధేశకత్వం, మద్దతు లేకుండా ఈవిజయం సాధ్యమయ్యే ది కాదని, ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. విజయం పట్ల గ్రామస్థులు హర్షంవ్యక్తం చేశారు.

# మామిడి రైతులతో దడ దడలు, కంటనీరు పెట్టిస్తున్న మామిడి పూత

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం వ్యాప్తంగా విస్తరించి ఉన్న మామిడి పంట వాతావరణంలో అనేక మార్పుల వల్ల తేనె మంచు వ్యాధి కారణంగా రైతులలో ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. పూత దశలో ఉన్న మామిడి తోటలు ఎన్ని మందులు కొట్టినా పిందె ఏర్పడకపోవడంతో మామిడి రైతులలో ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని సార్లు ముందులు కొట్టిన రైతులు నిరాశకు గురౌతున్నారు.పిందె నిలవకుండా పోవడంతో రైతులలో గుండెల్లో దడ దడలు రేకి స్తున్నయి . అప్పు చేసి పురుగు మందులు వాడినా ప్రయోజనం లేదని అంటున్నారు.అప్పులు ఎలా తీర్చాలో నని రైతులు కుశించి నలిగి పోతున్నారు.ఈ దఫా నైనా గట్టెక్కుతామని అనుకొన్న,ఈ సంవత్సరం పంట బాగా వస్తుందని ఆశపడిన మామిడి రైతులకు గట్టిగా నిరాశ మిగిల్చిందని వాపోతున్నారు.రెండు మూడు సంవత్సరాల పైగా నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు.



# ఘనంగా గీతాంజలి డిగ్రీ కళాశాల 16వ వీడ్కోలు వేడుకలు

రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట పట్టణంలోని గీతాంజలి డిగ్రీ కళాశాల 16 వ వీడ్కోలు వేడుకలు అధినేత ఎస్ వి. రమణ,డైరెక్టర్ వినయ్ కుమార్, ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు అధ్యక్షతన 500 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో 23,24,25 సంవత్సరాలలో తరగతి, సంవత్సరం ప్రకారం ఉత్తమ విద్యార్థిని,విద్యార్థులకు, క్రికెట్, కబడ్డీ, కోకో, ఫుట్ బాల్ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విజేతలకు గీతంజలి కళాశాల అధినేత ఎస్ వి.రమణ బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఎస్ వి .రమణ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు భవిష్యత్ లో విద్యార్థినీ విద్యార్థులు అత్యుత్తమ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పేరు,ప్రతిష్టలుతీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతా రాణి జన్మదిన వేడుకలు

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం రెడ్డివారి పల్లి నందు మాజీ ఏపీ టూరిజం డైరెక్టర్ యర్రపు రెడ్డి అజంతా రాణి జన్మదిన వేడుకలు అజంతమ్మ యూత్ లీడర్ బాబు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకే రాజు, అజయ్ రెడ్డి, విష్ణు రెడ్డి, కోనేటి నాగార్జున, అహ్మద్, పునీత్, రఘు,రవితేజ రెడ్డి,మహమ్మద్ అజీజ్, శీను తదితరులు పాల్గొన్నారు.

